నేడు ఏలూరులో నిర్వహించే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువత పోరును జయప్రదం చేయండి

దెందులూరు మార్చి 11నవభూమి :దెందులూరు మాజీ శాసనసభ్యులు కొఠారి అబ్బయ్య చౌదరి ఆదేశాల మేరకు దెందులూరు నియోజక వర్గ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో యువత పోరు పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఏలూరు అధ్యక్షులు. శ్రీరామవరం గ్రామ సర్పంచ్ కామిరెడ్డి నాని బాబు అన్నారు. మంగళవారం ఏలూరులోని దెందులూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలను అంధకారంలోకి నెట్టేసిన ఈ కూటమి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ..విద్యార్థులకు, నిరుద్యోగులకు అండగా నిలుస్తూ మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు ఈనెల 12న ఏలూరు కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించబోయే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువత పోరు కార్యక్రమంలో ఏలూరు జిల్లా లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, నిరుద్యోగులు, యువకులు, కార్యకర్తలు ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఏలూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కామిరెడ్డి నాని కోరారు . ఈ కార్యక్రమంలో దెందులూరు జడ్పిటిసి నిట్టా లిలా నవకాంతం. ముంగర సంజీవ్ కుమార్. కాటి

సుధాకర్. కట్టా ఏసుబాబు. చాట పరి సర్పంచ్ గుడిపూడి రఘు. మాదేపల్లి సర్పంచ్ ప్రభువు. వైసిపి నాయకులు కార్యకర్తలు దెందులూరు మండలం ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా భీమ నాగలింగేశ్వర స్వామి ఏడో వార్షికోత్సవ ఉత్సవాలు

దెందులూరు మార్చి 11 నవభూమి :దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామంలోని గ్రామదేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ ఆవరణలో వెలసిన శ్రీ భీమ నాగలింగేశ్వర స్వామి వారి ఏడవ వార్షికోత్సవములు ది 21. 03 .25 శుక్రవారం అంగరంగ వైభవంగా జరుగుతుందని శ్రీ గాలాయగూడెం అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు ఆరోజు ఉదయం 9 గంటలకు స్వామివారి గ్రామోత్సవం రాత్రి 7 గంటలకు కళ్యాణోత్సవం మరియు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. కావున కళ్యాణోత్సవంలో కూర్చునే దంపతులు ఎవరైనా ఉంటే ఆలయ అర్చకులు వారిని సంప్రదించవలసినదిగా గాలాయగూడెం అచ్చమ్మ పేరంటాలమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

మాతా రమాబాయి అంబేడ్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అగ్ని బాధితులకు సాయం...

అమలాపురం రూరల్(నవభూమి) :అమలాపురం రూరల్ మండలం సమనస గ్రామ పరిధి రంగాపురం బాబునగర్‌లో అగ్ని ప్రమాద బాధితులకు మాతా రమాబాయి అంబేడ్కర్ ఫౌండేషన్ ఛైర్పర్సన్ శ్రీమతి పుణ్యమంతుల రజని ఆధ్వర్యంలో చల్లపల్లి,సింగరాయపాలెం అనాతవరం సభ్యులు సమకూర్చిన నిత్యావసర వస్తువులు మరియు వస్త్రాలు అందజేసి బాధితులకు ధైర్యం చెప్పడం జరిగింది.ఈ సందర్భంగాశ్రీమతి పుణ్యమంతుల రజని మాట్లాడుతూ మనవతా దృక్పథంతో సభ్యుల సహకారంతో ఫౌండేషన్ తరపున అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని , అలాగే దాతలెవరైనా మరింత మంది ఇలా సాయం చేయడానికి ముందుకొస్తే బాధితులకు భరోసా లభిస్తుందన్నారు. తమవంతుగా సాయం చేయడానికి ముందుకొచ్చిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుర్రాల సుజాత, జంగా తనూజ, అయితాబత్తుల భీమాబాయి, అయితాబత్తుల మంగ, కందేరి మణి తదితరుల పాల్గొన్నారు.

జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

జనసేన పార్టీ ఉదయగిరి మండల అధ్యక్షులు కల్లూరు సురేంద్ర రెడ్డి

ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడుగా కల్లూరు సురేంద్ర రెడ్డి

నెల్లూరు,మార్చి 11,(నవభూమి): మార్చి 14వ తేదీన జరుగబోయే జనసేన పార్టీ 11 ఆవిర్భావ సభకు సంబంధించి పార్టీ అధిష్టానం అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ప్రజలు హాజరయ్యేందుకు వారికి తగిన ప్రయాణము, వసతి భోజనం సౌకర్యాలు చేసేందుకు కేంద్ర కార్యాలయం ఉదయగిరి నియోజకవర్గం నుంచి 5 మందిని కేటాయించడం జరిగింది.వారిలో ఉదయగిరి మండల అధ్యక్షులు కల్లూరు సురేందర్ రెడ్డి ఉన్నారు.ఆయనకు ఈ అవకాశం రావడం పట్ల జనసైనికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించినందుకు పార్టీ అధిష్టానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా జనసేన పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించి ఉదయగిరి నియోజకవర్గంలో జనసేన పార్టీని ప్రతిగ్రా మానికి వెళ్లి పార్టీ యొక్క విధి విధానాల గురించి ప్రజలకు వివరించి.. గ్రామస్థాయి నుంచి జనసేన పార్టీ బలోపేతానికి చేయడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.తన మీద నమ్మకం ఉంచి,తనకు ఈ అవకాశం కల్పించినందుకు పార్టీ అధిష్టానానికి మరొకసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

కొల్లేటి పెద్దింట్లమ్మకు 11వ రోజు ప్రత్యేక పూలతో అలంకరణ

పెద్దింట్లమ్మ ఆలయంలో బాలనాగమ్మ నాటక ప్రదర్శన

దెందులూరు మార్చి11నవభూమి :కొల్లేటి కోటలోని పెద్దింట్లమ్మ తల్లి ఆలయంలో గత 11 రోజులుగా అమ్మవారి జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కనుల పండుగ పలు సాంస్కృతి కార్యక్రమాలతో వేలాదిమంది భక్తులతో కొనసాగుతున్నాయి.కొల్లేటి లంక గ్రామాలను కాపాడుతున్న గ్రామ దేవత కైకలూరు మండలం కొల్లేటికోటలో వెలసిన చల్లని తల్లిగా సంతాన లక్ష్మిగా పేరుపొందిన పెద్దింట్లమ్మగా కొంగు బంగారంగా, కోరికలు తీర్చే కల్పవల్లిగా కొల్లేటికోటలో వేంచేసి ఉన్న శ్రీ పెద్దింటి అమ్మవారి జాతర మహోత్సవాలు భక్తుల సందడితో అంబరాన్ని అంటాయి. 11వ రోజు అమ్మవారిని వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. పెద్దింట్లమ్మ తల్లి ఆలయ కార్య నిర్వహణ అధికారి (ఈవో)కూచిపూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉదయం 5 గంటల నుండి శ్రీ అమ్మవారికి నూతన వస్త్రాలంకరణ మరియు పలు రకాల పూలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. మావరణ పూజ, షష్ఠావరణ కళా శార్చన, పుష్పాలంకరణ ధూప సేవ,బాల భోగం, నీరాజనం, మంత్రపుష్పము అనంతరం ఉచిత ప్రసాదం వితరణ మంత్ర పుష్పములు వంటి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు అమ్మవారికి నిర్వహించారు. ఆలయ కమిటీ వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలను పెద్దింట్లలమ్మ ఆలయ కమిటీ సభ్యులతో పాటు ఆలయ ఈవో కూచిపూడి శ్రీనివాస్ అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. భక్తులకు త్రాగునీరు ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శనం అయ్యే విధంగా అన్ని జాగ్రత్తలు ఏర్పాటు చేసింది పెద్దింట్లమ్మ ఆలయ కమిటీ ఈవో కూచిపూడి శ్రీనివాసరావు దగ్గరుండి ఉత్సవ పనులను పర్యవేక్షిస్తున్నారు.

దమ్ముంటే తాడేపల్లి ప్యాలెస్ ముందు పోరుబాటు చేయాలి

టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పెనుబోయిన మహేష్ యాదవ్

దెందులూరు మార్చి 11 నవభూమి :ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏలూరు జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఏలూరు జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పెనుబోయిన మహేష్ యాదవ్ మాట్లాడుతూ.దమ్ముంటే వైసిపి బ్యాచ్ పోరుబాట తాడేపల్లి ప్యాలస్ ముందు పోరుబాట చేయాలన్నారు.జగన్ అండ్ కో బ్యాచ్ గతంలో పోరుబాట పేరుతో ఘోరంగా విఫలమయ్యారని మళ్లీ ఇప్పుడు యువత పోరుతో మరోసారి సిగ్గులేకుండా వచ్చారని విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను మోసం చేసింది నువ్వు కాదా జగన్ అని ఎద్దేవా చేశారు నీ తండ్రి వైఎస్సార్ తీసుకొచ్చిన ఫీజు రీఎంబర్సుమెంటు పథకాన్ని రద్దు చేసింది నువ్వు కాదావిద్యార్థుల స్కాలర్ షిప్ ను రద్దు చేసి విద్యాదీవెన, వసతి దీవెన పేరుతో విద్యార్థులను మోసం చేసింది నువ్వు కాదా అని అడుగుతున్నాం.విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న సైకో ఇప్పుడు విద్యార్థులకు న్యాయం చేయమని పిలుపునివ్వడం హాస్యాస్పదంపాత ఫీజు రీయింబర్స్ విధానం ద్వారా రూ.780కోట్లు పైన బకాయిలను విడుదల చేసిన ఘనత విద్యాశాఖ మంత్రి లోకేష్ కి దక్కుతుంది.జగన్ వల్ల 2లక్షల మంది విద్యార్థులు నరకయాతనపడ్డారు .హాల్ టికెట్లు, సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు పెట్టిన ఆర్తనాదాలు నీకు, నీ ముఠాకు వినిపించలేదా జగన్ వసతి దీవెన, అమ్మ ఒడి పథకాలు పెట్టి ఎంతమందికి లబ్ధి చేకూర్చావో దమ్ముంటే చెప్పు.ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.2,832 కోట్లు, వసతి దీవెన బకాయిలు రూ.989 కోట్లు, పీజీ ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.450 కోట్లు బకాయిల పెట్టి, బెంగళూరు ప్యాలస్ లో కూర్చొని నీచరాజకీయాలు నడుపుతున్న వైసీపీ దొంగల ముఠా నాయకుడు జగన్ రెడ్డి విద్యార్థుల గొంతు కోసిన నువ్వు ఎవరు మీద పోరుబాట పడతావ్నీ హయాంలో డీఎస్సీ పెడతానని అధికారంలోకి వచ్చావ్, ఐదేళ్లలో డీఎస్సీ ఎప్పుడైనా ప్రకటించావా అని అడుగుతున్నాం.డీఎస్సీ కోసం నిన్ను అడగటానికి వచ్చిన విద్యార్థులపై నిర్బంధాలు, అక్రమ కేసులు పెట్టింది మరిచిపోయారనుకున్నావా జగన్ఐదేళ్లలో అందరి గొంతులు కోసిన నీకు ప్రజలు తగిన బుద్ధి చెప్పినా మార్పురాలేదు. విద్యార్థుల పరీక్షల సమయంలో పోరుబాటల పేరుతో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడతావావైసీపీ నాయకులకు దమ్ము,ధైర్యం ఉంటే బకాయిలు ఎందుకుపెట్టావ్ అని జగన్ ను అడగండి పోరుబాట కార్యక్రమం తాడేపల్లిలోని సైకో ప్యాలస్ ముందు చేయండి జీవో నెంబర్ 77 తీసుకొచ్చింది నువ్వు కాదా జగన్, ఇప్పుడు అదే జీవోను రద్దు చేయాలనడం దారుణం కాదావిద్యార్థుల భవిష్యత్తు పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. విద్యార్థులు, యువత కూడా ఆలోచించాలి.స్వార్థ రాజకీయాలకు బలికావొద్దు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మారం సూర్య, పి ఎస్ కే నాయుడు, పిలరిసెట్టి వింధ్య,లావణ్య, మోర్ రాకేష్,వేరంకి ప్రసాద్,చందు తదితరులు పాల్గొన్నారు..

జీడీ పిక్కల బోర్డు ఏర్పాటు చేయాలి

మాడుగుల మార్చి 11 నవభూమి :మాడుగుల : మండలం లోనీ శంకరం పంచాయితీ రాయిపాలెం గ్రామంలో జీడీ పంటకు మద్దతు ధర కోసం అసెంబ్లీలో చర్చించి ప్రభుత్వమే మద్దతు ధర ఇచ్చి కేజీ 200 రూపాయల కు రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని , పంటలు నష్ట పోయిన రైతులకు నష్టం పరిహారం చెల్లించాలని జీడీ కి బోర్డు ఏర్పాటు చేయాలని పెట్టు బడులు కోసం రుణాలు మంజూరు చేసి ఈ క్రాఫ్ నమోదు చేయాలని అనకాపల్లి జిల్లా మాడుగుల మండలోని రాయిపాలెం గ్రామంలోని మంగళవారం నాడు , గిరిజన సంఘం అద్వర్యం లో గిరిజన రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేసారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం నాన్ షెడ్యూల్ ఏరియా ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి ఇరట నరసింహమూర్తి వ్యవసాయ కార్మిక సంఘం కే.భవాని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జీడీ పంటకు గిట్టు బాటు ధర లేక రైతులు దళారీల చేతిలో దోపిడీకి గురై తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం,వాణిజ్య పంటలకు మద్దతు ధరలు ప్రకటిస్తుంటాయని కానీ జీడి పంటకు మాత్రం మద్దతు ధర ప్రకటించడం లేదన్నారు. దీనిపై అసెంబ్లీలో చర్చించి జీడి కి బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు.ప్రభుత్వం జీడీ పంటను ప్రభుత్వ గుర్తించక పోవడంతో ప్రైవేట్ వ్యాపారులు దీనిని అవకాశంగా తీసుకొని తమకు ఇష్టం వచ్చిన ధరకు రైతుల వద్ద కొనుగోలు చేస్తున్నారని అగ్రహారం వ్యక్తం చేసారు.ప్రతి సంవత్సరం జీడీ పిక్కలు 80 కేజీల బస్తా వ్యాపారులు 7000 రూపాయలకు మించి కోనుగోలు చేయడం లేదన్నారు.80 కేజీల బస్తా జీడి పిక్కలు ధర 16,000 రూపాయలు ఇవ్వాలని జీడి పంట పూర్తి అయ్యేవరకు ధరను నిలబెట్టాలని కోరారు.రైతులు ఇటు వినియోగ దారులు కూడా దోపిడీకి గురవుతున్నారని తెలిపారు.కాబట్టి ప్రభుత్వమే జీడి పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు.జీడి పిక్కలు 80 కేజీల బస్తాకు 16 వేల రూపాయలు గిట్టుబాటు ధర ప్రకటించి ఆర్బికేల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.రాష్ట్రంలో జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. జీడి పంట విస్తరణకు మరియు నిర్వహణకు గతంలో ఇచ్చిన రాయితీలు పునరుద్ధరించాలి.స్థానికంగా పండిన జీడి పిక్కలు కొనుగోలు చేసిన తరువాత మాత్రమే విదేశీ జీడిపిక్కలు దిగుమతికి అనుమతించాలి .జీడి పరిశోధనా కేంద్రాలు ప్రాంతాల వారీగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసిన నాణ్యమైన మొక్కలు రైతులకు అందించాలి. ఉపాధి హామీ పథకం ద్వారా జీడి తోట అభివృద్ధికి ఎకరాకు 9 వేల రూపాయలు రైతులకు క్షేత్రస్థాయిలో అందించాలని తెలిపారు.జీడి పంటకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందించాలని వారు డిమాండ్ చేసారు.జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో జీడీ పంటకు బడ్జెట్లో నిధులు కేటాయించి మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాలు ద్వారా కోనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిప్పాడ సోములమ్మ , సిదరి నాగలక్ష్మి , ఇరట ముసలమ్మ , సాగరి ఈశ్వర రావు , సిదరి కన్నారావు , పల్లిబోయిన నూకరాజు , సోలం వెంకటరమణ , చెదరాడ దేవరాజు తో పాటు అదిక సంఖ్యలో గిరిజన రైతులు పాల్గొన్నారు.

నాడు... నేడు కింద ఆగిపోయిన ప్రభుత్వ పాఠశాల

భవన నిర్మాణాలను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు.?

◆ అసెంబ్లీలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రస్తావన

అనంతపురం మార్చి 11 నవభూమి :గత వైసిపి పాలనలో నాడు నేడు ద్వారా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల భవన నిర్మాణాలు సిమెంటు లేక నిధులు లేక అవి అసంపూర్తిగా నిలిచిపోయాయని , వాటిని ఈ ప్రభుత్వం ఏమైనా పూర్తిచేసే అవకాశం ఉందా అని ఉంటే ఎప్పటిలోగా పూర్తి చేస్తారో వెల్లడించాలని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సభ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. విజయవాడ లో మంగళవారం జరిగిన శాసనసభ సమావేశాల ప్రశ్నోత్తరాల సమయంలో పుట్టపర్తి నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. నాడు నేడు ద్వారా గత వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల నిర్మాణాల కారణంగా సిమెంట్ సరఫరా సక్రమంగా లేకపోవడం నిధుల సమస్యలతో పుట్టపర్తి నియోజకవర్గం లో సుమారు 150 ప్రభుత్వ పాఠశాలల భవన నిర్మాణాలు అసంపూర్తిగా ఆగిపోయాయని వాటికి నిధులు కేటాయించి పెండింగ్ పనులు ఎప్పట్లోగా పూర్తిచేస్తారో తెలపాలని ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబును కోరారు.అదేవిధంగా ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎం శ్రీ)పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ ల్యాబ్ కింద 88 స్కూల్స్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఆ పాఠశాలలో క్రీడా మైదానాలు ,త్రాగునీరు ,తదితర మౌలిక వసతులు కల్పించడంలో గత ప్రభుత్వం వైఫల్యం అయిందని ఈ ప్రభుత్వం ఏమైనా వాటిని పూర్తి చేసే అవకాశం ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రభుత్వాన్ని కోరారు. గత వైసిపి ప్రభుత్వం వల్ల 3,4,5 తరగతులను హై స్కూల్స్లో చేర్చారు ఈ కూటమి ప్రభుత్వం వాటిని ప్రైమరీ స్కూల్స్ లో చేర్చే అవకాశం ఉందా ఉంటే ఏ విధంగా వాటిని అమలు చేస్తారు అదేవిధంగా ఆ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను ఏ విధంగా భర్తీ చేస్తారో విద్యాశాఖ ద్వారా స్పష్టమైన ఆదేశాలు తెలియజేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కోరారు.పెండింగ్ పనులను ఏప్రిల్ మాసం నుంచి ప్రారంభిస్తాం అర్ధాంతరంగా ఆగిన పాఠశాల భవనాలను పూర్తిచేసే బాధ్యత తీసుకుంటాం. మంత్రి నారా లోకేష్.ఈ విషయంపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమాధానం ఇస్తూ, పుట్టపర్తి నియోజకవర్గం లోనే కాకుండా రాష్ట్రంలో నాడు నేడు ద్వారా అసంపూర్తిగా నిలిచిపోయిన అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఏప్రిల్ మాసం నుంచి ప్రారంభించి అన్ని పూర్తి చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వీటికి 4789 కోట్లు నిధులు అవసరమవుతాయని మంత్రి వెల్లడించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 316 పాఠశాలలు ఉన్నాయన్నారు. అందులో ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ స్కూళ్లకు ఫైవ్ స్టార్ రేటింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ 5స్టార్ రేటింగ్ లో జీరో స్టార్ లో ఏమి లేవని ,1 స్టార్ లో 15 పాఠశాలలు,2 స్టార్ లో 159 ,మిగతావి 3 స్టార్ లో ఉన్నాయని మంత్రి తెలిపారు. మొదటి ప్రాధాన్యతగా వర్షానికి కారే పాఠశాల గదులను మరమ్మతులు చేపట్టడం పాఠశాలల్లో మరుగుదొడ్లు త్రాగినీటి సౌకర్యం పరహరి గోడలను నిర్మించడం పూర్తి చేస్తామన్నారు. ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 117 జీవోను రద్దు చేశామని గుర్తు చేశారు. ఈ జీవో కు ప్రత్యామ్నాయంగా ఈ 5 స్టార్ రేటింగ్ విధానాన్ని ప్రభుత్వ పాఠశాలలకు తీసుకొచ్చామన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు తోపాటు విద్యారంగ అభివృద్ధికి ఆరు లేక ఏడు సంవత్సరాలు కాలం పడుతుందని సుమారు 13 526 కోట్లు నిధులు కూడా అవసరమవుతాయని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలలను స్థానికంగా ప్రజల సహకారంతోపాటు ప్రజాప్రతినిధులు పాఠశాలను దత్తకు తీసుకునే విధంగా ప్రోత్సహించి స్థానిక ప్రజల సహాయ సహకారాలతో ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.

ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఏపీవో

బొడ్డువాని పాలెం, మార్చి 11 (నవభూమి) :కొరిశపాడు బొడ్డువానిపాలెం గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పనులను ఏపీఓ కోటేశ్వరి సెక్రటరీ దుర్గా తో కలిసి పరిశీలించారు. కూలీల మస్టర్ ను ఆమె పరిశీలించారు. కూలీలందరూ వందరోజుల పని దినాలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం పడుతుందని కోటేశ్వరి తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవకతవకలు జరగవని పేర్కొన్నారు.

వైయస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేయండి

అనంతపురం, మార్చి 11నవభూమి :వైయస్సార్ సీపీ బలోపేతం కు కృషి చేయాలని నూతనంగా నియమితులైన రాష్ట్ర అనుబంధ సంఘాల నాయకులకు వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. వైయస్సార్ సీపీ బలోపేతం లో భాగంగా వైయస్సార్ సీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుండి రాష్ట్ర అనుబంధ విభాగాలకు పలువురు నాయకులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా మహిళా విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కృష్ణవేణి, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శులు భూమిరెడ్డి జాహ్నవి, కె.యల్.దేవి, వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఇంటలెక్చువల్ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి డా. శంకరయ్య, కార్యదర్శి కట్టుబడి తానిషా లు పార్టీ శ్రేణులతో కలిసి వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు కావస్తున్నా ఏ ఒక్క పథకం అమలు చేయకపోగా వైయస్సార్ సీపీ శ్రేణులపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, చిన్న పిల్లల మొదలుకొని అవ్వతాతల వరకు ప్రతి ఒక్కరినీ మోసం చేసారని ,వీటన్నింటినీ ప్రజల్లోకి ముమ్మరం తీసుకెళ్తూ పార్టీ బలోపేతంకి కృషి చేయాలని చెప్పారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ఉప్పలగుప్తం (నవభూమి) :ఉప్పలగుప్తం మండలం, మంగళవారం చల్లపల్లి గ్రామం పరిదిలో యానాం గ్రామం వైపు పోవు పంట కాలువ కొత్తకాలువలో సుమారు 45 నుండి 50 సంవత్సరములు గల గుర్తుతెలియని పురుషుని శవమును ఉప్పలగుప్తం పోలీసు వారు గుర్తించి నారు సదరు విషయం పై చల్లపల్లి వీఆర్వో ఉప్పలగుప్తం యస్ఐ గారికి ఫిర్యాదు ఇవ్వగా ఉప్పలగుప్తం యస్ఐ రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు.కావున మృతునికి సంబంధించిన వివరాలు తెలిసినవారు ఉప్పలగుప్తం ఏస్.ఐ రాజేష్ గారిని సంప్రదించాల్సినదిగా కోరుచున్నాను.

23న నిర్వహించే ఉల్లాస్ పరీక్షలకు ఏర్పాట్లు

ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి

దెందులూరు మార్చి 11 నవభూమి :జిల్లాలో 7,321 మంది అభ్యాసకులు పరీక్షలు వ్రాసేందుకు 732 పరీక్షా కేంద్రాలు.లను ఏర్పాటు చేయడం జరిగిందని ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.. ఉల్లాస్ కార్యక్రమం కింద నమోదైన నిరక్షరాస్యులైన వయోజనులకు ఈనెల 23వ తేదీన నిర్వహించే పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఉల్లాస్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై వయోజన విద్యా, విద్యాశాఖ, తదితర అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఉల్లాస్ కార్యక్రమం కింద అక్షరాస్యత శిక్షణ పూర్తిచేసిన 7,321 మంది ఈ పరీక్షలు వ్రాయనున్నారని అందుకోసం 732 పాఠశాలలు గుర్తించి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ వారు ఈనెల 23వ తేదీ ఆదివారం అంగన్వాడీ సెంటర్ లో గానీ, స్థానిక పాఠశాలల్లో గానీ ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్ష ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని ఈ మధ్యలో ఏ 3 గంటలైన అభ్యర్థులు పరీక్షలు వ్రాయవచ్చన్నారు. మండల పరిధిలో మండల విద్యా శాఖాధికారి 2, సెర్ఫ్ ఎపిఎం, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఈ పరీక్షలను సమర్థవంతముగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఐసిడిఎస్ పిడి పి. శారద, డిఇఓ వెంకట లక్ష్మమ్మ, వయోజన విద్యా శాఖ డిడి ప్రభాకరరావు

పివికెకె ఐటి పాలిటెక్నిక్ కళాశాలో "మారుతి సుజుకీ" ఆన్ క్యాంపస్ ప్లేస్మెంట్

అనంతపురం మార్చి 11 నవభూమి :పివికెకె ఐటి పాలిటెక్నిక్ కళాశాలలో ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ "మారుతి సుజుకీ" నిర్వహించిన ఆన్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్‌లో 6 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈసీఈ (ఎలక్ట్రానిక్స్ %డ% కమ్యూనికేషన్ ఇంజినీరింగ్), మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన విద్యార్థులకు సర్విస్ అడ్వైజర్ హోదాలో ఉద్యోగాలు లభించాయి. వీరికి సంవత్సరానికి ?1.44 లక్షల వేతనం లభించనుంది.శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా. పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ,ప్లేస్మెంట్లు, కళాశాలలో చదివే ప్రతి విద్యార్థి భవిష్యత్తును మారుస్తాయి. విద్య అంటే కేవలం పాఠశాలలో నేర్చుకునే విషయం మాత్రమే కాదు అది కెరీర్‌కు మార్గదర్శకంగా నిలవాలి. మా విద్యాసంస్థల్లో చదివిన ప్రతి విద్యార్థి మంచి ఉద్యోగ అవకాశాలు పొందాలని మా ప్రధాన లక్ష్యం. బీటెక్ తో సమానంగా పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం కూడా నిరంతరం కొత్త అవకాశాలను అందిస్తున్నాం. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రముఖ కంపెనీలను క్యాంపస్ ప్లేస్మెంట్ల కోసం తీసుకురానున్నాం. విద్యార్థులు శ్రమిస్తే, ప్రపంచం వారిని అంగీకరిస్తుంది.లిలి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ విద్యాసంస్థల కోశాధికారి శ్రీమతి పల్లె సిందూర రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ టి. శ్రీనివాసులు రెడ్డి, యాజమాన్య ప్రతినిధి కే. శ్రీకాంత్ రెడ్డి, శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రాంగణ నియామకాల అధికారి బాబా ఫక్రుద్దీన్ పాల్గొని, ఎంపికైన విద్యార్థులను అభినందించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.యస్.యస్ వైభవ్ మాట్లాడుతూ, "మారుతి సుజుకీ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలో మా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు రావడం గర్వకారణం. ఇది వారి కృషికి, మా కళాశాల పటిష్టమైన శిక్షణా విధానానికి నిదర్శనం. భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు పాటుపడతాం" అని తెలిపారు.

పెద్దింట్లమ్మ జాతరలో సందడి చేస్తున్న టిడిపి మహిళా నాయకురాలు ముంగర ఉమాదేవి

సంప్రదాయ డోలులతో సందడి చేసిన కొల్లేటి ఆడపడుచు

కొల్లేరు సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి



దెందులూరు మార్చి 11 నవభూమి :దేవతలకే దేవత అమ్మలకే అమ్మ కొల్లేటికోట పెద్దింట్లమ్మ తల్లి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా కనుల పండుగ జరుగుతూ కళ్యాణ జరిగింది. పెద్దింట్లమ్మ జాతర మహోత్సవంలో సంప్రదాయపద్ధంగా తెలుగుదేశం పార్టీ దెందులూరు నియోజకవర్గ మహిళా నాయకురాలు. పైడిచింతపాడు గ్రామానికి చెందిన. కొల్లేటి వారి బలే వారి ఆడపడుచు ప్రజా సంక్షేమ సమితి చైర్ పర్సన్ ముంగర ఉమాదేవి అన్నారు. మంగళవారం ఉదయం కొల్లేటికోటలోని శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారికి భక్తులతో కలిసి ఆడపడుచులతో వందలాది మంది మహిళా భక్తుల జాతర సందర్భంగా సంప్రదాయ డోలాలతో మంగళ వాయిద్యాలతో బ్యాండు సన్నాయిలతో ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మలకే అమ్మా ఆయన శ్రీ పెద్దింట్లమ్మ ఉత్సవాలు సందర్భంగా మంగళవారం అమ్మవారిని ప్రజా సంక్షేమ సమితి చైర్ పర్సన్ ముంగర ఉమాదేవి జాతరలో పాల్గొని సందడి చేశారు..కొల్లేరు గ్రామాల ప్రజలందరూ చల్లగా ఉండాలని పెద్దింట్లమ్మను మొక్కుకుని మొక్కులు తీర్చుకున్నారు అమ్మవారిని దర్శించుని అందరూ చల్లగా ఉండాలని అమ్మవారిని టిడిపి మహిళా నాయకురాలు ప్రజా సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి కోరుకున్నారు. జాతరకొచ్చే భక్తులకు ప్రసాదాన్ని అందించారు . పెద్దింట్లమ్మ జాతర ఉత్సవాల మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దింట్లమ్మ ఆలయ కమిటీ సభ్యులు పాడిచింతపాడు గ్రామస్తులు కైకలూరు కొల్లేటికోట గ్రామస్తులు 46 గ్రామాలకు చెందిన కొల్లేరు సంఘం నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం వెంటనే కల్పించాలి

జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ విజయకృష్ణ వంటిపల్లి

దెందులూరు మార్చి 11 నవభూమి :గోపన్నపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల తనిఖీలో విద్యార్థుల అవస్థలు చూసి వెంటనే మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ వంటిపల్లి విజయకృష్ణ సిబ్బందికి సూచించారు. దాతలు ఇచ్చిన మంచినీటి శుద్ధి పరికరాన్ని సద్వినియోగం చేసుకోకపోవడం, ఏళ్ల తరబడి నిరుపయోగంగా పక్కన పడేయటం, వందల్లో ఉన్న విద్యార్థులకు ప్లాస్టిక్ డ్రమ్ములో అపరిశుభ్ర స్థితిలో త్రాగునీటిని అందుబాటులో ఉంచడం సహించరానిదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై విద్యార్థుల నుండి తీవ్ర విమర్శలు వస్తున్నాయని, సత్వరమే స్పందించి గాడిన పెట్టే దిశగా చర్యలు తీసుకోవాలని లేనిచో శాఖా పరమైన చర్యలు తప్పవని విజయకృష్ణ హెచ్చరించారు. నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లకు తాళాలు వేసి ఉంచుతున్నారని అరకొర సదుపాయాలు ఉన్న మరుగుదొడ్డితో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినులు తమ సమస్యలను చెబుతుంటే సిగ్గుపడాల్సి వచ్చిందని ఇటువంటి పరిస్థితులు మరల పునరావృతం కాకుండా విద్యార్థినుల అవసరాలను గ్రహించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు వారికి సూచించారు. రికార్డులు తనిఖీ చేశారు. సరుకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు వంటశాలను చేరుకొని అక్కడి వసతులను వంటకాలను పరిశీలించారు. పరిశుభ్రతను పాటించాలని సిబ్బందికి సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని సఫలీకృతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఎక్కడా అలసత్వం వహించరాదని సిబ్బందికి హితవు పలికారు.

పఠాన్ రాజేష్‌ను సత్కరించిన చీరాల ఎంజిపి మార్కెట్ కమిటీ సభ్యులు

బాపట్ల –నవభూమి : బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ సిఫార్సు మేరకు గుంటూరు డివిజన్ రైల్వే యూజర్స్ సలహా సంప్రదింపుల కమిటీ సభ్యునిగా టీడీపీనేత పఠాన్ మహబూబ్ ఖాన్ అలియాస్ రాజేష్ నియమించిన సందర్భంగా చీరాల ఎంజీసీ మార్కెట్లో ఆయనకు టీడీపీ కూటమి నేతలు,వ్యాపారులు చిరు సన్మానం చేశారు.తనకు పదవి ఇచ్చిన ఎంపీ కృష్ణ ప్రసాద్,సహకరించిన చీరాల ఎమ్మెల్యే కొండయ్యకు పఠాన్ రాజేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఖాళీగా ఉన్న అంగన్ వాడి పోస్టులను భర్తీ చేయండి

- గతంలో అర్ధాంతరంగా ఆగిపోయిన అంగన్వాడి భవన నిర్మాణ పనులకు నిధులు కేటాయించి పూర్తి చేయండి
- అసెంబ్లీలో నియోజకవర్గ అంగన్వాడి సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

అనంతపురం మార్చి 11 నవభూమి :పుట్టపర్తి నియోజకవర్గం లో ఖాళీగా ఉన్న అంగన్వాడి పోస్ట్ లను భర్తీ చేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభ సమావేశాల సందర్భంగా మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో పుట్టపర్తి నియోజకవర్గ అంగన్వాడి సమస్యలపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించారు.నియోజకవర్గంలో సుమారు 451 అంగన్వాడి సెంటర్లు ఉన్నాయని ఇందులో 250 భవనాలు ప్రైవేట్ అద్యభవనాల్లో ఉన్నాయని గుర్తు చేశారు .వీటికి ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి వాటి నిర్మాణాలు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ద్వారా సంబంధిత మంత్రిని ఎమ్మెల్యే కోరారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన వాటిలో 30 అంగన్వాడీ భవనాలకు నిధులు లేక అర్ధాంతరంగా ఆగిపోయాయని వాటికి నిధులు మంజూరు చేసి వాటి నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు. నియోజకవర్గంలో 116 అంగన్వాడి సూపర్వైజర్ పోస్టులు ఉన్నాయని ఇందులో కేవలం 55 మాత్రమే పనిచేస్తున్నారని మిగతా పోస్టులు ఖాళీగా ఉన్నాయని , దీంతో చిన్నపిల్లలకు సక్రమంగా పౌష్టికాహారం అందుకుండా పోతుందని గుర్తు చేశారు. అంగన్వాడి పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల ఉన్న సిబ్బందికి పని ఒత్తిడి ఎక్కువగా ఉందని దీంతో అంగన్వాడి సెంటర్ల పర్యవేక్షణ సక్రమంగా జరగడంలేదని ఎమ్మెల్యే ప్రస్తావించారు. ప్రభుత్వం స్పందించి సకాలంలో అంగన్వాడి సెంటర్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పుట్టపర్తి నియోజకవర్గంలో రెండు ప్రాజెక్టులు ఉన్నాయిఅని అందులో పుట్టపర్తి ప్రాజెక్టు ఒకటి మరొకటి ఓడి చెరువు ప్రాజెక్టుగాకొనసాగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని అంగన్వాడీ సెంటర్లలో చిన్న పిల్లలకు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని తగినంతమంది సిబ్బందిని ప్రభుత్వం ద్వారా నియమించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా సంబంధిత శాఖ మంత్రిని కోరారు. ఎమ్మెల్యే ప్రశ్నకు సమాధానం ఇస్తూ అంగన్వాడి సెంటర్లలో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం ద్వారా భర్తీ చేస్తామని అన్ని అంగన్వాడి సెంటర్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి హామీ ఇచ్చారు.

సీజనల్ వ్యాధులపై వాల్ పోస్టర్ల విడుదల

- అందరూ తమ ఇంటి చుట్టూ దోమలు పెరగకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి

దెందులూరు మార్చి 11 నవభూమి :వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని అప్పుడే కాలానుగున వ్యాధులు తీవ్రత తగ్గించుకోవచ్చని అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు సూచించారు స్థానిక ద్వారకాతిరుమల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ పోతేపల్లి సందర్శించి ఆరోగ్య,ఆశ కార్యకర్తలతో మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా డెంగు, టైఫాయిడ్ మలేరియా, తదితర అంటు వ్యాధులు తగ్గించుకోవచ్చని ముఖ్యంగా ప్రజలకు డెంగ్యూ జ్వరాల పట్ల, డెంగుదామా పెరిగే స్థలాలు, ఫ్రైడే డ్రై డే కార్యక్రమం పట్ల ప్రజలుకు అవగాహనకల్పించాలని సూచించారు అలాగే వేసవి కాలంలో అసలు వడదెబ్బ గురి అయ్యే అవకాశం ఉంది కాబట్టి వడదెబ్బ గూర్చి దాన్ని నివారణ మార్గాల గూర్చి విస్తృత అవగాహన కల్పించాలని ప్రజలు మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల మధ్య పని చేయరాదని ఎక్కువగా ద్రవపదార్థం తీసుకోవాలని కాటన్ దుస్తులు ధరించాలని తలపగా, టోపీ,కళ్లద్దాలు ధరించాలని సూచించారు, గర్భిణి స్త్రీలు వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు అలాగే 16 మంది బోధకాలు వ్యాధిగ్రస్తులకు మార్బుట్టి మేనేజ్మెంట్ కిట్స్(టబ్, టవల్, సోప్, మగ్, ఆయింట్మెంట్) జిల్లా మలేరియా అధికారి ప్రసాద్ సూచనమేరకు వైద్యాధికారి డా. యజ్ఞశ్రీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బుజ్జమ్మ, నారాయణ, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు

రూ.15.26 కోట్లు మంజూరు చేయండి

- కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్‌కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి

దిల్లీ /దెందులూరు మార్చి 11 నవభూమి :ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి, నూజివీడు ట్రిపుల్ ఐటిలో మౌలిక వసతుల కల్పనకు రూ.15.26 కోట్లు సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయాలని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దిల్లీలోని శ్రమశక్తి భవన్లో కేంద్రమంత్రి మనోహర్ లాల్ ను ఎంపీ మహేష్ కుమార్ మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. చుట్టుపక్కల ఐదు జిల్లాల పరిధిలోని రోగులకు సేవలందిస్తున్న ఏలూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జిజిహెచ్)కు అత్యవసర వైద్య పరికరాలు సమకూర్చడం కోసం పవర్ గ్రిడ్ నుంచి సిఎస్ఆర్ నిధులు రూ.3.09 కోట్లు మంజూరు చేయాలని ఎంపీ మహేష్ కుమార్ కోరారు. ఇటీవల ఆసుపత్రిని సందర్శించిన సందర్భంగా రోగులు పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి వీలుగా కీలకమైన వైద్య పరికరాలను కొనుగోలు చేయాల్సి ఉందని ఎంపీ మహేష్ కుమార్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే నూజివీడు ట్రిపుల్ ఐటీలో అకడమిక్ లాబొరేటరీలను సమకూర్చడానికి ఎన్టిపిసి నుంచి సిఎస్ఆర్ నిధులు రూ.12.17 కోట్లు మంజూరు చేయాలని ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర మంత్రికి విన్నవించారు.ప్రయోగశాలల్లో పరికరాలు లేకపోవడం, విశ్వవిద్యాలయం స్థాపన సమయంలో అందించిన పరికరాలు 90 శాతం వాడుకలో లేకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర మంత్రికి వివరించారు. కొత్త పరికరాలను సమకూర్చడం కోసం ఆయా విభాగాలకు విద్య, ఆరోగ్య సంరక్షణ, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే ఎన్టిపిసి నుంచి రూ.12.17 కోట్లు సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయాలని ఎంపీ విన్నవించారు. తన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి మనోహర్ లాల్ నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

- సైబర్ నేరగాళ్లని నమ్మి మోసపోవద్దు..
- సైబర్ నేరాలకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తాము

ఎమ్మిగనూరు,మార్చి11:(నవ భూమి): రావూస్ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పట్టణ ఏస్ఐ ఎస్.కిష్టప్ప అన్నారు. స్థానిక ఎమ్మినూరు పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో సీఈఓ తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ అవగాహన సదస్సుకు పట్టణంలోని ఏఎస్ఐ కిష్టప్ప మరియు మహిళా కానిస్టేబుల్ షకీరా పర్వీన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ కిష్టప్ప మాట్లాడుతూ మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు అవగాహన పెంచుకొని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు. ముందుగా సైబర్ నేరగాళ్లు ఆన్లైన్,కొరియర్,స్టాక్ మార్కెట్స్ రంగాలలోనే గాక వివిధ జాబ్ సదుపాయాల గురించి మోసపూరితమైన కాల్ చేసి మిమ్మల్ని తప్పు దోవ పట్టిస్తూ ఉంటారు. కావున వారు చెప్పే మాయమాటలు నమ్మి ఆధార్ నెంబర్, అకౌంట్ నెంబర్, పాన్ కార్డు నెంబర్, మీ వ్యక్తిగత బయోడేటా పొరపాటున వారికి సమాచారమందిస్తే మోసపోయే ప్రమాదముందని కావున ప్రతి విద్యార్థి గమనించి ఇటువంటి సైబర్ నేరగాళ్లకు ఎటువంటి వ్యక్తిగత విషయాలు తెలియజేయకూడదని అంతేగాక అపరిచిత మనుషులను నమ్మకూడదని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఒకవేళ సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి మీ వివరాలు పూర్తిగా తెలియజేస్తే వారిపై తగు చర్యలు తీసుకుని చట్టపరంగా శిక్షిస్తామని తెలిపారు.తరువాత మహిళా కానిస్టేబుల్ షకీరా పర్వీన్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు.మహిళలు, చిన్న పిల్లలపై నేరాలు ఎక్కువయ్యాయన్నారు. వీటి కట్టడికి చట్టాల ద్వారానే కాక మానవుల మనస్సుల్లో మార్పు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఇర్ఫాన్, ప్రోగ్రామ్ ఇన్చార్జి విజయ్ కుమార్, స్క్రిప్ రైటర్ పాల్ రాజ్, సీనియర్ అధ్యాపకులు వెంకటేశ్వర్లు, రామకృష్ణ, గోరంట్ల, మనో వెంకట్, అన్నపూర్ణ, నరసింహులు, ధనుంజయ, గోవిందు లతోపాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థిని భార్గవి ఆత్మహత్యాయత్నానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సంఘం నాయకులు అభిలాష్

కలసపాడు–నవభూమి:కలసపాడు మండలం పెండ్లిమర్రిలో ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో 10వ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని భార్గవి సోమవారం సాయంత్రం ఏడు గంటల సమయంలో పాఠశాల భవనం పైనుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. విషయం తెలుసుకున్న ఏబీవీపీ నాయకులు మంగళవారం పాఠశాల దగ్గరికి వెళ్లి విద్యార్థులతో, పాఠశాల సిబ్బందిని విచారించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు అభిలాష్ మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని భార్గవి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. తిరుపతి రుయా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విద్యార్థిని భార్గవి దగ్గరికి ఏబీవీపీ నాయకులు వెళ్లి తన ఆరోగ్య పరిస్థితుల గురించి డాక్టర్లతో మాట్లాడి విద్యార్థిని భార్గవికి ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. పాఠశాల సిబ్బంది లోపం వల్లే ఇలా జరిగిందని అభిలాష్ అభిప్రాయపడ్డారు. పాఠశాల దగ్గరికి విచ్చేసినటువంటి ఏపీసి సమగ్ర శిక్ష జిల్లా అధికారి నిత్యానంద రాజు గారితో మాట్లాడి దీని గురించి విచారణ చేపట్టి దీనికి కారణమైనటువంటి ప్రతి ఒకరిపై తగిన చర్యలు తీసుకోవాలని నిత్యానంద రాజు గారికి తెలియజేయడం జరిగింది . లేనిపక్షంలో విద్యార్థి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చంద్ర,రమణ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి క్షేత్రంలో ఉన్న శ్రీ అవధూత కాశి రెడ్డి నాయన దేవాలయాన్ని సందర్శించిన

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామల

కాశివిద్యార్థిని భార్గవి ఆత్మహత్యాయత్నానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

కాశినాయన మార్చి 11 (నవభూమి) :కలసపాడు మండలం పెండ్లిమర్రిలో ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో 10వ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని భార్గవి సోమవారం సాయంత్రం ఏడు గంటల సమయంలో పాఠశాల భవనం పైనుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. విషయం తెలుసుకున్న ఏబీవీపీ నాయకులు మంగళవారం పాఠశాల దగ్గరికి వెళ్లి విద్యార్థులతో, పాఠశాల సిబ్బందిని విచారించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు అభిలాష్ మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని భార్గవి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. తిరుపతి రుయా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విద్యార్థిని భార్గవి దగ్గరికి ఏబీవీపీ నాయకులు వెళ్లి తన ఆరోగ్య పరిస్థితుల గురించి డాక్టర్లతో మాట్లాడి విద్యార్థిని భార్గవికి ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. పాఠశాల సిబ్బంది లోపం వల్లే ఇలా జరిగిందని అభిలాష్ అభిప్రాయపడ్డారు. పాఠశాల దగ్గరికి విచ్చేసినటువంటి ఏపీసి సమగ్ర శిక్ష జిల్లా అధికారి నిత్యానంద రాజు గారితో మాట్లాడి దీని గురించి విచారణ చేపట్టి దీనికి కారణమైనటువంటి ప్రతి ఒకరిపై తగిన చర్యలు తీసుకోవాలని నిత్యానంద రాజు గారికి తెలియజేయడం జరిగింది . లేనిపక్షంలో విద్యార్థి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చంద్ర,రమణ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థిని భార్గవి ఆత్మహత్యాయత్నానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి.

భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజ

ఆత్మకూరు నవభూమి :ఏఎస్‌పేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు సరస్వతి పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి ఫణీంద్ర శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులకు ఆశీస్సులు అందజేశారు. విద్యార్థులు బాగా చదివి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను దీవించారు. విద్యార్థులకు తీర్థ ప్రసాదములు అందజేశారు.

జ్యోతి క్షేత్రంలో ఉన్న శ్రీ అవధూత కాశి రెడ్డి నాయన దేవాలయం సందర్శించిన నేతలు

కాశినాయన మార్చి 11 (నవభూమి):కాశినాయన మండలంలో జ్యోతి క్షేత్రంలో ఉన్న శ్రీ అవధూత కాశి రెడ్డి నాయన దేవాలయం ను మంగళవారం స్థానిక వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలతో ఈ మధ్య కాలంలో కాశి రెడ్డి నాయన దేవాలయం పరిసర ప్రాంతాలలో పలు కట్టడాలను ఫారెస్ట్ అధికారులు కలుస్తున్న విషయం తెలుసుకొని ఇక్కడ జరుగుతున్న సంఘటనలను గురించి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము అధికారంలో వచ్చిన 9 నెలల్లో 3 సార్లు కాశి రెడ్డి నాయన దేవాలయం సమీపంలో కట్టడాలను కూల్చడం అన్యాము అన్నారు. రాష్ట్రంలో 5 జిల్లాలకు చెందిన మనోభావాలను దెబ్బతీసేలా ప్రయత్నం చేస్తున్నారన్నారు. అన్నదానానికి రాపకర్త కాశి రెడ్డి నాయన అన్నారు. కడప నెల్లూరు ,కర్నూలు , చిత్తూరు , ఓంగోలు , తదితర జిల్లాల్లో కాశి రెడ్డి నాయన ఆశ్రమాలు ,నిత్య అన్నదాన సత్రలు ఉన్నాయి. ఏ సమయంలో అయిన భక్తులు వెళ్లిన ఏంత మంది వెళ్లిన అన్నము లేదు అని వెనక్కి పంపకుండా ప్రతి ఒక్కరికీ అన్నదానము చేసే ఒకే ఒక ఆశ్రమాలు కాశి రెడ్డి నాయన ఆశ్రమాలు మాత్రమే అలాంటి ఆశ్రమం కి నేడు ఫారెస్ట్ అధికార్లు అడ్డంకులు సృష్టించడం చాల దారుణం అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కాశి రెడ్డి నాయన దేవాలయంకు గుడి నిర్మనికి అనుమతులు ఇచ్చి సహకరించి పూర్వ వైభవం కు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్ పార్టీ నాయకులు హనుమంత్ రెడ్డి , పొలిరెడ్డి , ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా..

పది వేల రూ.. ఆర్థిక సహాయం చేసిన ఎమ్మార్పీఎస్ నెల సరి సరకులు ఇచ్చిన పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ

ఎమ్మిగనూరు, మార్చి11(నవభూమి) :గువ్వలదొడ్డి గ్రామానికి చెందిన సుదర్శన్ ఓ పద్దెనిమిది నెలల క్రితం అందరి యువకుల్లా హుషారుగా తిరుగుతూ , కష్టపడి పనిచేస్తూ తన భార్య , పిల్లలతో హాయినా గడిపాడు , కాని విధి వెక్కరింతో , భగవంతుని పరీక్షో కొన్ని రోజులు విడువని జ్వరం లో టైఫాయిడ్ , మలేరియా కలిపిరావడంతో మెరుగైన వైద్యం నిమిత్తం కర్నూలు లో ప్రయివేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోగా కోలుకోలేక అక్కడే కోమాలోకి వెళ్ళడం తో సుమారుగా పది లక్షల రూపాయలు ఖర్చు చేసి ఖరీదైన వైద్యం చేయించినా అనారోగ్య , అచేతన స్థితిలో నుండి కోలుకోలేకపోవడంతో స్థోమతకు మించి ఖర్చు చేసినా సదరు యువకుడు కోలుకోలేని వ్యాధితో పదహారు నెలలుగా కోమాలోనే ఉంటూ కనుచూపు కదలిక కూడా లేక అచేతన స్థితిలో ఉన్న సుదర్శన్ దయనీయ పరిస్థితి గువ్వలదొడ్డి రవి ద్వార సమాచారం తెలుసుకున్న ఎమ్మిగనూరు ఎమ్మార్పీఎస్ బృందం కడిమెట్ల గిడ్డయ్య , ముగతి ప్రతాప్ , పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు సింగేటి నరసన్న , లిటిల్ ఫ్లాక్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రవీణ్ కుమార్ , నందవరం చక్రవర్తి ఆధ్వర్యంలో సదరు భాదితుడు సుదర్శన్ భార్య ఆరోగ్యమ్మ , వారి పిల్లల కుటుంబ ఖర్చుల నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయంగా పదివేల రూపాయల నగదు , నెలసరి నిత్యావసర సరుకులు వారి కుటుంబానికి అందించడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రోగ్రాం కోర్డినేటర్ ఇబ్రాహీంపురం రాజు , నందవరం చక్రవర్తి , మాదిగ విధ్యార్థి సమాఖ్య నాయకులు నందవరం అజయ్ , ఆలహర్వి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ప్రభాకర్ , సాల్మన్ , పెద్దమర్రివీడు ఆంజనేయులు , రవి , ఎర్రకోట సభాన్ తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ ద్వారా పేకాట ఆడుతున్న స్థావరం గుర్తింపు

చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న 10 మంది అరెస్ట్

అసాంఘిక కార్యలాపాలకు పాల్పడితే ఉపేక్షించం: జిల్లా ఎస్పీ తుషార్ డూడి

బాపట్ల – నవభూమి : చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని యడ్లపల్లి గ్రామంలోని మారుమూల ప్రదేశంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో చుండూరు ఎస్సై రహిమాన్ వారి సిబ్బంది ఆ ప్రదేశానికి చేరుకున్నారు.మారుమూల ప్రాంతం అవడంతో పేకాట ఆడుతున్న ప్రదేశాన్ని గుర్తించడం కష్టతరంగా మారడంతో ఆ ప్రాంతంలో డ్రోన్‌ను ఎగురవేసి దట్టమైన చెట్ల మధ్య పేకాట ఆడుతున్న వారిని గుర్తించి 10 మందిని అదుపులోకి తీసుకున్నారు.జిల్లాలో అసాంఘిక,చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు నిర్మానుష్య ప్రదేశాలలో నిఘా కోసం డ్రోన్‌లను వినియోగిస్తున్నామని,ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్‌డూడి హెచ్చరించారు.

పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలి

మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి

బాపట్ల-నవభూమి : బాపట్ల పురపాలక సంఘంలో ఆస్థి పన్నులు,ఖాళీ స్థలం పన్నులు,నీటి కుళాయి చార్జీల వసూళ్ల పురోగతిపై 10వ సచివాలయం,23వ వార్డులో మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి రెవెన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్ వారితో కలిసి పురపాలక సంఘ సిబ్బంది సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.పన్నుల వసూళ్ల విషయంలో అలసత్వం వద్దన్నారు.పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని ఆదేశించారు.మొండి బకాయిలను గుర్తించి వాటి వసూళ్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.ఈ సమీక్షలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ ఉన్నారు.

10వ వార్డును సందర్శించిన ఆర్డిఓ గ్లోరియా

బాపట్ల – నవభూమి : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న పి4 సర్వేను పురపాలక సంఘం పరిధిలోని 10వ వార్డులో మంగళవారం బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారిణి పి.గ్లోరియా,కమిషనర్ జి.రఘునాథరెడ్డితో కలిసి పరిశీలించారు.ప్రజలు సిబ్బంది అడిగే సమాచారాన్ని తెలియజేసి సర్వేకు సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని సిబ్బందని ఆదేశించారు.

నాణ్యమైన విద్య మనందరి లక్ష్యం కావాలి

◆ విద్యాధికారులకు జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్

అనంతపురం, మార్చి 11 నవభూమి :నాణ్యమైన విద్య మంచి సౌకర్యాలు కల్పించే విధంగా విద్యాశాఖ, విద్యా అనుబంధ శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. దిశా నిర్దేశం చేశారు.అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళవారం విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ వెల్ఫేర్, జిల్లా ఉపాధి కల్పన, స్కిల్ డెవలప్మెంట్ అధికారులు,ఐటిఐ, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ లు తదితరులతో రెడ్ క్రాస్ మెంబర్ షిప్, టీచర్స్ అటెండెన్స్, యు డైస్, స్టూడెంట్ కిట్, మిడ్ డే మీల్స్,, స్కిల్ డెవలప్మెంట్, హాస్టల్స్, ఇంటర్మీడియట్ కాలేజ్, డిగ్రీ కాలేజ్, బీసీ స్టడీ సర్కిల్, కో-పాఠ్యప్రణాళిక కార్యకలాపాలు, జి ఓ. 117, డ్రాప్ బాక్స్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జీవో నెంబర్ 117 తో గతంలో 3,4,5 తరగతులను హైస్కూల్ కలపడం జరిగింది వారిని ప్రైమరీ స్కూల్ కు పంపించే సమయంలో గతంలో చదివిన స్కూలే కావాలా లేక మోడల్ ప్రైమరీ స్కూల్ కావాలో మూడు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ప్రైమరీ స్కూల్ లను కలిపి మోడల్ ప్రైమరీ స్కూల్ ను ఏర్పాటు చేసే విధంగా పిల్లలతల్లితండ్రులను సంప్రదించి వారికి వివరించి తరువాత వారి అభిప్రాయాలను తెలుసుకుని ఎంఈవోలు గ్రామపంచాయతీ స్థాయిలో సమావేశాలను ఏర్పాటు చేయాలని, ఆ పంచాయతీ పరిధిలో ఉన్న స్కూల్లో కమిటీల సమావేశంలో స్కూళ్ల వివరాలనువారికి అర్థమయ్యే విధంగా వివరించి నిర్ణయాలను లిఖితపూర్వకంగా ఆమోదం పొందే విధంగా అందరూ ఎంఈఓ లు చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ అమ్ములు ప్రక్రియలో మండల మరియు క్లస్టర్ కమిటీల ఏర్పాటు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ తో సంప్రదించి, తల్లితండ్రుల అంగీకారంతో ఈ పనులు పూర్తి చేయాలని అన్నారు.ఇబ్బందులు ఉన్న ప్రాంతాల్లో బేసిక్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని, మూడు కిలోమీటర్ల లోపల హైస్కూల్లో లేని చోట ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, రవాణా సౌకర్యం లేని ప్రాంతాలలో వారికి రవాణా సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అప్పర్ ప్రైమరీ స్కూల్స్ విద్యార్థులకు మార్పు సందర్భంలో ఏర్పడే సమస్యలను శాసనసభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, డిప్యూటీ డీఈవో, డీఈవో స్థాయిలో సమస్యలను చర్చించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుల పునర్వ్యవస్థీకరణలో భాగంగా యు డైస్ డేటా ప్రకారం పోస్టుల కేటాయింపు అన్ని రకాల పాఠశాల మధ్య సర్దుబాటు ఉండే విధంగా యు డైస్ డేటా ను పూర్తిస్థాయిలో అప్డేట్ చేయాలని అన్నారు. అవసరం ఉన్న చోట హై స్కూల్స్ ను ఏర్పాటు చేయుటకు ప్రజా ప్రతినిధులు, స్కూల్ కమిటీ ప్రజల వద్ద నుండి సలహాలు సూచనలు తీసుకోవాలని అన్నారు. అలాగే జిల్లాలోని ఎంఈఓ లందరూ వారి పరిధిలోని స్కూల్ లకు సంబం ధించిన సమాచారాన్ని ప్రజా ప్రతినిధులు ప్రజలు, తదితరులు ఎవరుఅడిగినను వారికి అర్థమయ్యే విధంగా గోప్యత లేకుండా వివరాలను సమాచారాన్ని తెలపాలని అన్నారు. జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు క్రమశిక్షణతో పని చేయాలని అన్నారు. డ్రాప్ అవుట్ పిల్లలు ఎందుకు డ్రాప్ ఓట్ అవుతున్నారో గుర్తించి వారిని బడికి తీసుకొని తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎనిమిదో తరగతి తర్వాత ఆడపిల్లలకు దూర ప్రాంతంలో చదివించేందుకు తల్లితండ్రులు ఆసక్తి చూపడం లేదని ఒక ఎంఈఓ తెలుపగా, వారికి సరైన రవాణా సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే వాడికి బస్సు పాసులు, తదితర విషయాలలో ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వారికి అవసరం ఉన్నచోట బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. అలాగే అనంతపురం నందు బాల్య వివాహాల నివారణ పై బాల్య వివాహాలతో కలిగే నష్టాలను ఆ వీడియోలో వివరించడం జరిగిందని, ఒక వీడియోను జిల్లా కలెక్టర్ గా తన వంతు ప్రయత్నం చేసామని ఈ వీడియోని తల్లిదండ్రులకు చేరవేసేలా వాట్సాప్ నందు పంపి వారిని చైతన్యం చేసి పిల్లలను బడికి పంపే విధంగా చూడాలని అన్నారు. మైగ్రేషన్ అండర్ స్టేట్ పై వెళ్లిన విద్యార్థుల వారి వివరాలను తెలుసు కొనుటకు గ్రామ సెక్రటేరియట్ లోని వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ నుఉపయోగించుకోవాలని ఎంఈఓ లను ఆదేశించారు. జిల్లాలోని పాఠశాలలకు రవాణా సౌకర్యం ఏర్పాటుకు, అలాగే బస్సుల సమయం మార్పు కొరకు తదితర రవాణా విషయానికి సంబంధించి స్పష్టమైన నివేదికలు తయారు చేసి పంపాలని వాటిని అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఉన్నారు. అలాగే విద్యాశాఖ, సర్వ శిక్ష అభియాన్, సాంఘిక సంక్షేమ శాఖ, వికలాంగుల సంక్షేమం మైనార్టీ సంక్షేమ శాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమం తదితర శాఖల యందు కేటాయించిన బడ్జెట్ పూర్తిస్థాయిలో వినియోగించే విధంగా చూడాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో డీఈవో ప్రసాద్ బాబు, సర్వ శిక్ష అభియాన్ ఏపీసి శైలజ, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామ సుబ్బారెడ్డి,కేజీబీవీ, ఐటిఐ, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ లు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ కుట్రతో విద్యావ్యవస్థ అస్తవ్యస్తం

◆ వైసీపీ యువత పోరును జయప్రదం చేయండి ◆ యువతకు ఉద్యోగ కల్పనలో కూటమి ప్రభుత్వం విఫలం

◆ నెలకు రూ.3 వేలు వంతున నిరుద్యోగ భృతి ఇవ్వాలి ◆ వైసీపీ బాపట్ల నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి

◆ కూటమి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ◆ విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్,ఉపకారవేతనాలు విడుదల చేయాలి

బాపట్ల – నవభూమి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని వైసీపీ బాపట్ల నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు.విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించే యువత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోనా పిలుపునిచ్చారు.పట్టణంలోని కోనా నివాసంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కోనా రఘుపతి మాట్లాడుతూ వైయస్సార్సీపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మధ్య ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య వ్యవస్థను గాలికి వదిలేశారన్నారు.విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేసేందుకు తగిన స్థాయిలో రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీని మరిచారన్నారు.ఉద్యోగం ఇవ్వలేక పోతే నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తానని ఇచ్చిన హామీని గాలికి వదిలేసారన్నారు. రాష్ట్రానికి గత ముఖ్యమంత్రి జగన్ 17 మెడికల్ కాలేజీలు తీసుకువస్తే, వాటిలో ఐదు మెడికల్ కాలేజీలు పూర్తయి నడుస్తుండగా,నిర్మాణంలో ఉన్న మిగిలిన 12 మెడికల్ కాలేజీలు తమకు వద్దని కేంద్రానికి లేఖ రాసిన ఘనుడు చంద్రబాబు నాయుడు అని ఎద్దేవా చేశారు.సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయటంలో విఫలమయ్యారన్నారు.చంద్రబాబు నాయుడుకు ఎన్నికలకు ముందు,ఎన్నికల తర్వాత మాటలు మార్చటం వెన్నతో పెట్టిన విద్య అన్నారు.చంద్రబాబు నాయుడు మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున ఆధ్వర్యంలో పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుంచి విద్యార్థులు,నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ప్రభుత్వ సర్కార్ పై నిరసన గళం తెలుపడానికి నేడు తలపెట్టిన యువత పోరు అనే కార్యక్రమంలో విద్యార్థులు,తల్లిదండ్రులు,నిరుద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయడం జరుగుతుందన్నారు.ఈనెల 12న నిర్వహించే యువత పోరు కార్యక్రమంలో జిల్లాలోని విద్యార్థులు,నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలుతో కలసి యువత పోరు కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవరెడ్డి,ఎస్సీ సెల్ నాయకులు జోగి రాజా,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆట్ల ప్రసాద్ రెడ్డి,జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఎల్లావుల సోహిత్,కోక్కిలిగడ్డ చెంచయ్య,తన్నీరు అంకమ్మరావు,బాపట్ల మండల వైసీపీ అధ్యక్షులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

ఆత్మకూరు నవభూమి :ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వరి పండించే ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఏఎస్పేట మండల ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయతీరాజ్ సూపర్ ఇంటెండింగ్ ఇంజనీర్ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన శ్రీకొలను లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ప్రకటించిన మద్దతు ధరను

ఉపయోగించుకోవాలన్నారు. దళార్లకు తక్కువ ధరకు ధాన్యం అమ్మ వద్దని కొనుగోలు కేంద్రాల ద్వారానే అమ్ముకోవాలని తెలిపారు. ఎంపీడీవో ప్రసన్నకుమారి, ఏఈఓ చిరంజీవి, రాజవోలు సొసైటీ సీఈవో రమేష్ రెడ్డి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ తులసి , రైతులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతిని కలిసిన చల్లా రామయ్య

బాపట్ల-నవభూమి : మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల నియోజకవర్గ అధ్యక్షురాలుగా మల్లెల మౌనికను నియమించినందుకు మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతిని బాపట్ల దివ్యాంగుల నాయకులతో ఆయన నివాసంలో కలిసిన బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం చల్లా రామయ్య విలేకరులతో మాట్లాడుతూ మాజీ సీఎం జగనన్న పేద ప్రజలకు సంక్షేమ పథకాలు దివ్యాంగులకు అవ్వాతాతలకు పింఛన్లు వాలంటరీలు ద్వారా అందజేసిన పాలన గురించి,మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి బాపట్ల జిల్లాను సాధించారన్నారు.బాపట్ల ప్రజల కోసం మెడికల్ కాలేజీ,ప్రారంభించి మంచినీటి సమస్యను కూడా మాజీ సీఎం జగనన్న దృష్టికి తీసుకొని వెళ్ళి మంచినీటి చెరువు కోసం 100 ఎకరాలు కావాలని తెలియజేయడం జరిగిందని అలాగే బాపట్లను ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.ఈ అన్ని విషయాలను మేమందరమూ కూడా బాపట్ల ప్రజలకు మరొక్కసారి తెలియజేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం మళ్లీ 2029లో జగనన్నను సీఎంగా చేసుకోవడానికి అలాగే బాపట్ల ఎమ్మెల్యేగా కోన రఘుపతిని మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి మేమంతా సిద్ధమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుంజి ఏడుకొండలు,జిలకర్ర పూర్ణచంద్రరావు,కావూరి ఎస్తేరు,షేక్ జానీ,కనపర్తి మణెమ్మ,మద్దు నాగేంద్రమ్మ,రేకులగడ్డ మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

బోలయపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

బాపట్ల-నవభూమి : మండలంలోని బోలయపాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళారం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు రత్నకుమారి మాట్లాడుతూ రబీ సీజన్‌లో పంట నమోదు చేసుకున్న తాలూకా ముసాయిదా జాబితా రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంటుందని,సవరణలు ఏమైనా ఉంటే ఈ నెల 17వ తేదీ లోపల గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని కోరారు.వ్యవసాయశాఖ తరపున సంక్షేమ పథకాలు పొందాలంటే ఈ నెల ఆఖరు లోపల తప్పనిసరిగా రైతు గుర్తింపు సంఖ్య పొందాలని సూచించారు.పెసరకు క్వింటాలుకు రూ.8682 కనీస మద్దతు ధర ప్రభుత్వం కల్పించగా,మినుముకు రూ.7400 క్వింటాలుకు కల్పిస్తుందని తెలిపారు.అనంతరం వేరుశెనగ చేలను పరిశీలించి నల్లి ఉందని గుర్తించారు.నల్లి నివారణకు ఫిప్రోనేల్ 5శాతం ఎస్సి ఎకరాకు 300 మీలీ లీటర్లు పిచికారీ చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుమంత్ కుమార్,విస్తరణ అధికారి భాగ్యలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకుడు కళ్యాణ్,రైతులు పాల్గొన్నారు.

చెడిపోయిన చేతిపంపులకు మరమ్మతు పనులు

తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటాం సర్పంచ్ పాల్ దినకర్

కౌతాళం, మార్చి 11(నవ భూమి): కౌతాళం గ్రామం లోని శివప్ప నగర్, హనుమాన్ నగర్ , ఎంపీపీస్ రాజనగర్ స్కూల్ లో చెడి పోయిన మూడు చేతి పంపు (బోరింగ్) లకు ఎంపీపీ అంబ్రేష్, కోప్షన్ నంబర్ మాబుసాబ్ , వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, ఎంపీడీఓ సత్యన్న , ఏఈ నాగ మల్లయ్య సహకారం తో సర్పంచ్ పాల్ దినకర్ సకాలంలో స్పందించి మరమ్మత్తులు పనులు చేపట్టారు. మండల అధికారుల తో మాట్లాడి వేసవి కాలంలో నీటి ఎద్దడి సమస్య రాకుండా చేతిపంపులను రిపేర్ చేయించారు. ప్రజలకు వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని నీటిని వృథా చేయకూడదని ప్రజలకు సర్పంచ్ తెలియజేశారు.తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి: ఎండిఓ రాజలక్ష్మి

కొరిశపాడు-:మార్చి 11 (నవభూమి) కొరిశపాడు మండలంలోని బిసి, ఈ బీసీ కులాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులు కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎండిఓ రాజలక్ష్మి మంగళవారం తెలిపారు. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికలు కోడ్ దృష్ట్యా ఆన్లైన్ ఓపెన్ కాలేదని నేటినుంచి ఆన్లైన్ ఓపెన్ అవుతుందని ఆమె చెప్పారు. అలాగే గ్రామ సచివాలయాలలో మహిళలు ఉచిత కుట్టు మిషన్లు శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా బుధవారం ఆదరణ పథకంపై పంచాయతీ కార్యదర్శులతో శిక్షణ ఉంటుందని చెప్పారు.

పొదుపు అప్పులు సకాలంలో చెల్లించాలి

బాపట్ల -నవభూమి : కర్లపాలెం మండలం మహిళా మండల సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య సమావేశం ధనలక్ష్మి అద్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బాపట్ల ఏరియా కోఆర్డినేటర్ డిపిఎం ఉసురుపాటి సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ పొదుపులు అప్పులు సకాలములో చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వం మహిళా పక్షపాతముతో జీవనోపాదుల మెరుగుకు ప్రాదాన్యత కల్పిస్తున్నారని బ్యాంకు అను సందానము,స్త్రీ నిధి ,ఉన్నతితో పాటు కేంద్ర ప్రభుత్వము ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన రుణాలలో భాగముగా లఘుపతి ధీధీ ననుసరించి వ్యక్తిగత రుణాలకు ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు.సిబిల్ స్కోర్ చెక్ చేసుకొని ఏద్కెనా అవుత్సాహిక ఉత్పత్తి,పారిశ్రామిక,సేవా,వ్యాపార కార్యక్రమాలు నిర్వహించుకోను వారు ముద్రా,నారీ శక్తి ,పిఎంఈజీపి,ఆహార ఉత్పత్తుల కోసం పిఎంఎఫ్ఎం రుణాలు పొందటానికి అవకాశం కల్పించారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి కుటుంభానికి ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేసే దిశగా పని చేటస్తున్నాయని,మహిళాసంఘాల ఉత్పత్తులు స్థానిక అమ్మకాలు గ్లోబల్ మార్కెటింగ్ చేయట కోసం ఓఎన్‌డిసి యాప్ ప్రవేసపెట్టినదని ప్రతిమహిళా ప్రభుత్వ పదకాలు అందిపుచ్చుకొని ప్రభుత్వ కలను నిజం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులు యు.నాగలక్ష్మి,ఎ.శివలీలఎపిఎం శ్రీనివాసులు రెడ్డి,సిసిలు సిహెచ్ రాఘవులు,కే.శివ కోటేస్వవరావు,ఆర్.శివ ప్రభ అకౌంటెంట్ లక్ష్మి గ్రామ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చెత్త నుండి సంపద తయారీ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన

తడి పొడి చెత్తను వేర్వేరుగా డస్ట్ బిన్‌లలో వేయాలి

కౌతాళం, మార్చి11(నవభూమి): మండలలోని చూడి గ్రామంలోని చూడి క్యాంప్ వద్ద చెత్త ద్వారా సంపద తయారీ కార్యక్రమాన్ని ఈ ఆర్ డి ఓ యోగేశ్వర్ రెడ్డి , పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్ , చూడి సర్పంచ్ యోగేశ్వర్ రెడ్డి చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గ్రామ ప్రజలు తమ ఇంటి వద్ద చెత్తను రోడ్డుపై పడేయకుండా , డస్ట్ బిన్లలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయాలన్నారు. వాటిని పంచాయతీ కార్మికులకు అందజేయాలన్నారు. చెత్త తద్వారా సంపద తయారీకి దోహదం పడుతుందని ,గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలకు చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ సర్వేని వేగంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం, మార్చి 11 నవభూమి :ఎంఎస్ఎంఈ సర్వేని వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని నగరపాలక సంస్థ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంఎస్ఎంఈ సర్వేపై అర్బన్ లోని వార్డు సచివాలయ ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్బన్ కి సంబంధించి నగరంలో 31,006 ఎంఎస్ఎంఈల సర్వే చేయాలని లక్ష్యం విధించడం జరిగిందని, కేటాయించిన లక్ష్యాన్ని వెంటనే పూర్తి చేయాలన్నారు. అందులో 11,418 ట్రేడ్ లైసెన్స్ దుకాణాలు ఉండగా, వాటిని సచివాలయాల వారిగా విడగొట్టుకుని సర్వే చేయాలన్నారు. నగరంలో 74 సచివాలయాలు ఉండగా, అందులో 18 సచివాలయాల పరిధిలో సర్వే ఎక్కువగా చేయాల్సి ఉండగా, ఆయా సచివాలయాల పరిధిలో ఎన్ని సర్వే చేయాల్సి ఉంది, ఆయా ఎంఎస్ఎంఈలలో సర్వే జరిగిందా లేదా అనేది చూసుకుని సర్వే చేపట్టాలన్నారు. ఇందులో పూర్తి వివరణాత్మకంగా పనిచేయాల్సి ఉందని, ప్రతి సర్వే పూర్తి చేయాల్సిన బాధ్యత సచివాలయ ఉద్యోగులపై ఉందన్నారు. వచ్చే గురువారం రోజు చీఫ్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్ ఉంటుందని, ఆలోపు సర్వే పూర్తి స్థాయిలో చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయ ఉద్యోగులు గట్టిగా పని చేయాలని, సర్వేని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలరాజు, డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎస్ఈ చంద్రశేఖర్, ఈఈలు జాకీర్.

డ్రైనేజీపై ఆక్రమణలు తొలగింపు

బాపట్ల-నవభూమి :పట్టణంలోని బెస్త పాలెం వద్ద డ్రైనేజీ మీద ఆక్రమణలను మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి ఆదేశానుసారం పట్టణ ప్రణాళిక అధికారి మల్లికార్జున రావు ఆధ్వర్యంలో ఆక్రమణలను తొలగించారు. డ్రైనేజీలపై ఆక్రమణలను కొనసాగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.హుస్సేన్, నరసింహ, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల డిజిటల్ మీడియా క్రియేటర్స్‌కి ఘన సత్కారం

మాడుగుల మార్చి 11 నవ భూమి :మాడుగుల : గ్రామానికి చెందిన ముగ్గురు డిజిటల్ మీడియా క్రియేటర్స్ కి ఈ నెల 10 వ తేది సోమవారం అనకాపల్లి జిల్లా నక్కపల్లి లో జిల్లా పోలీసు వారి ఆధ్వర్యం లో ఘన సత్కారం లభించింది.గ్రామానికి చెందిన బొబ్బాది శంకర్ (మన మాడుగుల ఆఫీసియల్ పేజీ అడ్మిన్) , తుంపాల సంతోష్ (మాడుగుల ఎక్స్ప్లోర్ పేజీ అడ్మిన్) , పోతల శ్రీనివాస్ నాయుడు (వి. మ్. డి. ల్ ప్రొడక్షన్స్) లు డిజిటల్ మీడియా కంటెంట్ క్రియేటర్స్ జిల్లా పోలీస్ వారి సహకారంతో గంజాయి నిర్మూలన , బాల్యవివాహాలు మీద మాడుగుల డిజిటల్ మీడియా కంటెంట్ క్రియేటర్స్ అంతా కలిసి ఆవేర్నెస్ వీడియోలు రూపొందించడం జరిగింది.ఈ సందర్భంగా వీరిని జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమం లో రాష్ట్ర హోం శాఖ మంత్రి వర్యులు శ్రీ వంగలపూడి అనిత వారిని ఘనంగా శాలువాతో సత్కరించి , జిల్లా పోలీసు వారి తరపున అప్రిసియేషన్ సర్టిఫికేట్ అందచేయటం జరిగింది.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన ఈడిగా రామ్మూర్తి

◆ ప్రతియేటా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు ఈడిగా రామ్మూర్తి

కౌతాళం, మార్చి11(నవభూమి): మండల కేంద్రమైన కౌతాళంలోని హనుమాన్ నగర్ లో ఈడిగా రామ్మూర్తి గౌడ్ తన స్వగృహంలో మంగళవారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాదిలాగా ఈ సంవత్సరం కూడా కులమతాలకు అతీతంగా జామియా మస్జిద్ , నురాని మస్జిద్, మదిన మస్జిద్ , అక్సా మస్జిద్ లకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడిగ రామ్మూర్తి కుమారులు బసవ గౌడ్ ,శివ గౌడ్ , నాగ గౌడ్ మాట్లాడుతూ ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ సమీపిస్తున్న సందర్భంగా నెల రోజులపాటు అత్యంత నియమ నిష్టలతో కఠిన ఉపవాస వ్రతం ఆచరించే ఈ పుణ్య రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదన్నారు. మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించినదని, ఈ రంజాన్ మాసంలోనే కావడంతో ముస్లింలు ఈ నెలకు అత్యంత ప్రాముఖ్యతనిస్తారన్నారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధించే గొప్ప నెల రంజాన్ మాసం క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే జీవితమని రంజాన్ మాసం గొప్ప సందేశం ఇస్తుంది. కఠిన ఉపవాస దీక్ష ఆచరిస్తూ, దైవ చింతనతో గడిపే ఈ మాసంలో ముస్లింలు తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు దానధర్మాల ద్వారా ఖర్చు చేస్తారు. అని తెలిపారు. ఈడిగా రామ్మూర్తి కుటుంబ సభ్యులు, ఆయురారోగ్యాలతో బాగుండాలని ముస్లిం సోదరులు ప్రార్థన చేశారు.

భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మాడుగుల మార్చి 11 నవభూమి :మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక విశాఖ డెయిరీ వద్ద భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాఖపట్నం ఇండస్ ఆసుపత్రి , శంకర్ ఫౌండేషన్ , ప్రముఖ వైద్యులు డాక్టర్ నరసింహారెడ్డి , డాక్టర్ బి. గంగరాజు , డాక్టర్ సౌజన్య , డాక్టర్ దేదీప్య డాక్టర్ రాహుల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మాడుగుల ప్రాంతం నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుండి వివిధ సమస్యల పై వచ్చిన వారిని వైద్యులు బీపీ షుగర్ , కీళ్ల నొప్పులు , స్త్రీల సమస్యలు గుండె జబ్బులు (%జుజ+, 2ణ జుజఞూ%) గుండె పరీక్షలు చేశారు. కంటి వైద్య పరీక్షలతో పాటు దీర్ఘకాలిక వ్యాధులను పరిశీలించి వారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భారత నిర్మాణ సేవా ట్రస్ట్ కు ఎనలేని సేవలు అందించిన కీర్తిశేషులు మొవ్వ బుచ్చయ్య చౌదరి చిత్రపటానికి అతని సతీమణి మొవ్వ బసవ పున్నమ్మ చిత్ర పటానికి కి సర్పంచ్ ఎడ్ల కళావతి మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు పుట్టా గంగయ్య జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు శ్రీనాథు శ్రీనివాస రావు పుప్పాల అప్పలరాజు వీరంతా బుచ్చయ్య చౌదరి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైద్య శిబిరం ప్రారంభించారు. సుమారు 270 మంది దాకా వివిధ రకాల పరీక్షలు చేయించుకున్నారు.60 మందికి కంటి ఆపరేషన్లు కోసం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు.ఈ కార్యక్రమంలో జాగాని ఈశ్వరరావు , పేలూరి కృష్ణారావు , మేస్త్రి సూరిబాబు , మానేపల్లి రామకృష్ణ , యాదగిరి గోవింద్ , పుట్టా బలరాం , కుంచా మధు , వేమవరపు అశోక్ , చందు , దొడ్ల సుబ్బ రత్నమ్మ , పైలా కొండలరావు , ఇండస్ ఆసుపత్రి మేనేజర్ నాయుడు , మార్కెటింగ్ మేనేజర్ మట్టా సాయికుమార్ , శంకర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ అరుణ్ కుమార్ , పచ్చి కొర భార్గవ్ పలువురు భారత నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యులతో పాటు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు సేవలు అందించారు.

జెండర్ రిసోర్స్ సెంటర్‌గా నందవరం

◆ మహిళ శ్రీ శక్తి భవనాన్ని పరిశీలించిన: - పీడీ రమణారెడ్డి

ఎమ్మిగనూరు మార్చి 11 (నవభూమి):జెండర్ రిసోర్స్ సెంటర్ (హెచ్ డీ)గా నందవరం మండలం ఎన్నిక అయిందని డిఆర్డిఏ జీల్లా పిడి రమణారెడ్డి అన్నారు. నందవరం మండల కేంద్రంలో మంగళవారం ఆయన నందవరం డిఆర్డిఏ కార్యాలయాన్ని సందర్శించి స్వయం సహాయక సంఘాల అభివృద్ధి అంశాలపై సీసీలతో చర్చించారు.డిఆర్డిఏ కార్యాలయం కొరకు నిర్మించి నిరుపయోగంగా ఉన్న మహిళా శక్తి భవనాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.త్వరగా మహిళా శక్తి భవనాన్ని మరమ్మతులు చేపట్టి డిఆర్డిఏ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.ప్రస్తుతం అద్దె ఇంటిలో డిఆర్డిఏ సిబ్బంది విధులను నిర్వహిస్తున్నారు.ఈ ఇల్లు చిన్నగా ఉండటం వలన సిబ్బంది విధులకు,పొదుపు మహిళలకు సమావేశాన్ని నిర్వహించడానికి ఇబ్బందికరంగా ఉందని నందవరం ఏపీఎం రాఘవేంద్ర తెలిపారు.అనంతరం ఆయన రికార్డులను పరిశీలించారు. డిఆర్డిఏ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.జనరల్ రీసెర్చ్ సెంటర్ గా నందవరం మండలం ఎన్నిక కావడం జరిగిందని ఆయన తెలిపారు. కర్నూలు జిల్లాలో కోడుమూరు,నందవరం రెండు మండలాలు ఎన కావడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం గ్రామంలో సెంటర్ ను ప్రారంభించి సిబ్బందిని నియమిస్తుంది అని తెలిపారు. మండలంలో బాలవివాహాల నిర్మూలనకై జనరల్ రీసెర్చ్ సెంటర్ సిబ్బంది పనిచేస్తుందని తెలిపారు. బాల్య వివాహాల పైన ప్రజలకు అవగాహన కల్పించడం,వాటిని అరికట్టడంలో కృషి చేయడం చేస్తుందన్నారు.అంతేకాకుండా మహిళలపైన జరిగే దాడులను వ్యతిరేకిస్తు మహిళలకు న్యాయం జరిగే విధంగా ఉంటుంది.లింగ నిర్ధాణకు పాల్పడిన వ్యక్తులపైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం రాఘవేంద్ర, సీసీలు, ముక్కన్న, వసుంధర ,మల్లేష్, చిన్నమ్మ, భీమేష్,సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని అంశాల్లో జిల్లా టాప్-6లో ఉండాలి

◆ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



అనంతపురం, మార్చి 11 , నవభూమి :పంచాయతీ సెక్టర్, జి.ఎస్.డబ్ల్యు,ఎస్, తదితర అన్ని అంశాలలో అనంతపురం జిల్లా టాప్ - 6లో ఉండాలని, అందుకనుగుణంగా అధికారులు కష్టపడి పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పంచాయతీ సెక్టార్, జి.ఎస్.డబ్ల్యు,ఎస్, తదితర అంశాలపై డిపిఓ, డ్వామా పిడి, డిఎల్డివోలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ లు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఏపీడీలు, ఆయా శాఖల అధికారులు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందని, అప్పటిలోగా రాష్ట్రస్థాయిలో ఆయా అంశాల్లో జిల్లా టాప్-6 లో ఉండాలన్నారు. జిల్లా ముందంజలో ఉండేందుకు అధికారులు కృషి చేయాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. జి.ఎస్.డబ్ల్యు,ఎస్ ఫంక్షనరీలు 84.86 శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేయడం జరిగిందని, సచివాలయ ఉద్యోగులు వారి సచివాలయం పరిధిలోకి వెళ్లి ప్రతిరోజు బయోమెట్రిక్ అటెండెన్స్ పూర్తిగా వేయాలన్నారు. ఎంఎస్ఎంఈ సర్వేలో పురోగతి తీసుకొచ్చి 24 గంటల్లోగా పూర్తి చేయాలన్నారు. చిల్డ్రన్ విత్‌ఔట్ ఆధార్, పి4 సర్వే, పీపుల్ వర్కింగ్ ఫ్రమ్ హోం, మిస్సింగ్ ఎంప్లాయిస్ %ఉ% సిటిజన్ సర్వే, క్యాప్చరింగ్ ఆఫ్ జియో కోఆర్డినేట్స్, ఏపీ సేవా సర్వీసెస్, హౌస్ హోల్డ్ పెండింగ్ సర్వే, లెదర్ ఆర్డినెన్స్ సర్వే, తదితర అంశాలకు సంబంధించి పెండింగ్ ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయమై డిపిఓ ప్రతి గంట గంటకు సమీక్ష చేసి నివేదికలను తెప్పించుకోవాలన్నారు. వచ్చే శనివారం రోజు స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్ర కింద విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకోసం సన్నద్ధం కావాలన్నారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ పై సమీక్ష చేయాలని, ఈ విషయమై వచ్చే శనివారం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు క్షేత్రసాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకు రావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ఎలాంటి సమస్యలు లేకపోతే ఆయా అంశాల్లో పురోగతి తీసుకువచ్చేందుకు సక్రమంగా పనిచేయాలని ఆదేశించారు. ఓడిఎఫ్ ప్లస్ మోడల్ వెరిఫికేషన్ రిపోర్ట్ కు సంబంధించి 85.8 శాతం లక్ష్యాన్ని చేరుకోగా, మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ఎస్డబ్ల్యూపిసి షెడ్స్ కు సంబంధించి ఇంకా 58 షెడ్లను పనిచేసేలా చూడాలన్నారు. క్లాప్ మిత్రులకు జీతాలు పూర్తిగా చెల్లించాలన్నారు. ఎస్డబ్ల్యూపిసి షెడ్స్ కు సంబంధించి విద్యుత్, నీటి సరఫరా, రోడ్ కనెక్టివిటీ ఎలాంటి పెండింగ్ లేకుండా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఖాళీలున్న చోట క్లాత్ మిత్ర, షెడ్ మిత్రల నియామకం చేయాలని, ట్రై సైకిల్స్ పెండింగ్ ఉన్నవి ఏర్పాటు చేయాలన్నారు. ఇంటింటి చెత్త సేకరణ, వర్మీ వెడ్డింగ్ ఏర్పాటు, వర్మీ ప్రొడక్షన్ చేయాలని సూచించారు. ఈ విషయమై క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిపిఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, నగరపాలక సంస్థ కమిషనర్ బాలరాజు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి భవిష్యత్తును నిర్ణయిస్తుంది : సిఐ, ఎస్సై

మేదరమెట్ల, మార్చి 11 (నవభూమి): మేదరమెట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం సీఐ మల్లికార్జునరావు, ఎస్సై మహమ్మద్ రఫీ లు సందర్శించారు. ఈనెల 17వ తేదీన విద్యార్థులకు పదోవ తరగతి పరీక్షలు దృష్ట్యా సిఐ మల్లికార్జునరావు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రణాళికతో పరీక్షలకు ప్రిపేర్ కావాలని అన్నారు. రోజు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా 10 పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచి మెరుగైన ఫలితాలు సాధించాలని సిఐ మల్లికార్జునరావు తెలియజేశారు. గ్రామానికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అనంతరం 10 విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

బాపట్ల పురపాలక సంఘ పరిధిలో పలు వార్డుల మునిసిపల్ కమిషనర్ పర్యటించారు

బాపట్ల - నవభూమి : బాపట్ల పురపాలక సంఘం పరిధిలోని పలు వార్డుల నందు ఈరోజు ఉదయం మునిసిపల్ కమిషనర్ .జి.రఘునాథరెడ్డి గారు పర్యటించారు. తెల్లవారుజామున చీలు రోడ్డు నందు పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టికను తనిఖీ చేసిన ఆయన పారిశుద్ధ్య కార్మికులతో నేరుగా మాట్లాడి వార్డులలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్యం గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో అంతర్గత రోడ్లను రోజు శుభ్రపరచాలన్నారు, డ్రైనేజీలలో పూడికలు నిత్యం చేపట్టాలన్నారు. రోడ్ల మార్జిన్ ల నందు పెరిగిన పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. దోమల బెడద ఎక్కువగా ఉన్నందున ప్రతిరోజు ఫాగ్గింగ్ నిర్వహించాలన్నారు. కోతుల బెడదను నివారించడానికి పిలిపించిన ప్రత్యేక బృందం కొన్ని కోతులను పట్టారు. త్వరితగతిన మిగిలిన వాటిని కూడా పట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని వారికి చెప్పారు. అనంతరం రైల్వే స్టేషన్ వద్ద గల చంద్రకళా పార్కును పరిశీలించిన ఆయన, సుందరీకరణ పనులను పరిశీలించి, మునిసిపల్ ఇంజనీరు వారితో మాట్లాడిన ఆయన త్వరితగతిన మిగిలిన పనులను కూడా పూర్తి చేసి పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. వేదాంతం వారి వీధి,బెస్త పాలెం వద్ద ఏర్పడిన పైపులైను లీకేజీ పనులను పరిశీలించిన ఆయన వెంటనే లీకేజీ పనులను పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వారి వెంట అసిస్టెంట్ ఇంజనీర్ జి. ప్రసాద్ గారు,పురపాలక సంఘ సిబ్బంది,సచివాలయ సిబ్బంది ఉన్నారు.

భూకబ్జాలను బయటపెడతాం

కాశినాయన మార్చి 11 (నవ భూమి) : గత వైసీపీ ప్రభుత్వంలో మండలంలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములను సైతం వదలకుండా అధికారాన్ని అడ్డుపెట్టుకొని వందల ఎకరాలు అక్రమించారు అన్ని టీడీపీ నాయకులు ఆరోపించారు. మంగళవారం ఆక్రమణకు గురైన కొండ్రరాజు పల్లె చెరువును టీడీపి కడప పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షుడు బంగారు గురివి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,ఎన్టీఆర్ సుధాకర్ రెడ్డి, కోడిగుడ్లపాడు సర్పంచ్ బాలగురవయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె పల్లెకు రితీష్ అన్న పాదయాత్రలో కొండ్రాజుపల్లె గ్రామస్తులు తమ గ్రామ చెరువును కొందరు ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారని తమ చెరువును వైసిపి భూ కబ్జాదారుల నుంచి చెరువును కాపాడాలని గ్రామస్తులు బద్వేల్ సమన్వయకర్త రితీష్ రెడ్డికి విన్నపించుకున్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆక్రమణకు గురైన చెరువును కాపాడుతానని పాదయాత్రలో గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. చెప్పిన మాట ప్రకారం నేడు ఆక్రమణకు గురైన కొండ్రరాజుపల్లి చెరువును రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్, మండల రెవెన్యూ అధికారి వెంకటసుబ్బయ్య , రెవెన్యూ సిబ్బంది రెండు పర్యాయాలు పర్యటించి డ్రోన్ తో సర్వే నిర్వహించి 67 ఎకరాలు చెరువు అక్రమ గురైనట్లు నిర్ధారించారు. చిరు ఆక్రమించిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో పాటు చెరువు హద్దులు ఏర్పాటు చేసి స్ట్రెచింగ్ ఏర్పాటు చేస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారం మాటను నిలబెట్టుకున్న రితీష్ రెడ్డికి కొండ్రాజుపల్లె గ్రామ ప్రజలు, టీడీపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందిస్తామని చెప్పి మాట తప్పారు అన్ని కూటమి ప్రభుత్వం అయినా మా చెరుకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందించాలని కోరారు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందిస్తే వందల ఎకరాలు సాగులోకి వస్తుంది గ్రామస్తులు తెలిపారు. అక్రమ దారుల నుంచి మా చెరువు కాపాడిన రితీష్ రెడ్డికి, రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ కు, మండల రెవెన్యూ అధికారులకు గ్రామస్తులు , టిడిపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోహిత్ రెడ్డి, హుస్సేన్ టిడిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు